క్లుప్తంగా

ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి



నస్రుల్లాబాద్(బీర్కూర్): దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పల్లె ప్రగతి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని గ్రామ కార్యదర్శులకు ఎంపీడీవో భానుప్రసాద్ సూచించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో గంగాధర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు



భిక్కనూరు: ఎంఎస్ఎన్ పరిశ్రమ నుంచి విడుదలయ్యే వ్యర్థ పదార్థాలను నివారించి, న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని మండలంలోని కాచాపూర్ గ్రామస్తులు వెల్లడించారు. ఈ సందర్భంగా స్థానికులు చేపట్టిన రిలే నిరసన దీక్షలు బుధవారం నాటికి 51వ రోజుకు చేరుకున్నాయి. బీజేపీ గ్రామ అధ్యక్షుడు అనిల్‌కుమార్, ప్రతినిధులు శివానంద్‌గౌడ్, పబ్బటి రాజు. జోగు శ్రీనివాస్, రాజు తదితరులు సంఘీభావం తెలిపారు.

నిర్మాణాలకు అనుమతులు ఇవ్వొద్దు



ఎల్లారెడ్డి: హనుమాన్ ఆలయ పరిసరాలలో చర్చి నిర్మాణానికి అనుమతులను ఇవ్వవద్దని కోరుతూ తహసీల్దార్ సుధాకర్, డీఎస్పీ శ్రీనివాసులు, ఎంపీవో ప్రకాష్‌కు మండలంలోని సబ్దల్‌పూర్, దావల్‌మల్కపల్లి గ్రామస్తులు బుధవారం వినతి పత్రాలను అందించారు.

ఓటు హక్కుపై అవగాహన



లింగంపేట: మండలంలోని పలు గ్రామాల్లో చేపడుతున్న నూతన ఓటరు సర్వేను బుధవారం తహసీల్దార్ రాజేశ్వర్ పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి కొత్తగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని అవగాహన కల్పిస్తున్నట్లు తహసీల్దార్ తెలిపారు. 18 ఏళ్లు నిండిన వారందరూ ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన



ఎల్లారెడ్డిరూరల్: పట్టణంలో నాయీబ్రాహ్మణ సంఘం కమ్యూనిటీ భవనం, నీలకంఠేశ్వర ఆలయ ప్రహరీ నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ బుధవారం భూమిపూజ చేశారు. కమ్యూనిటీ భవనానికి ఎమ్మెల్యే సురేందర్ రూ.10 లక్షలు మంజూరు చేయించారని తెలిపారు. కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు మహేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌కు ఉత్తమసేవా పురస్కారం



భిక్కనూరు: మండలంలోని మోటాట్‌పల్లి సర్పంచ్ రాజేశ్వరి జిల్లా స్థాయి ఉత్తమ సేవా పురస్కార అవార్డును అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సర్పంచ్ మోటాటి రాజేశ్వరిని సన్మానించారు. బుధవారం కామారెడ్డిలో నిర్వహించిన తెలంగాణ మహిళ సంక్షేమ దినోత్సవం సందర్భంగా స్థాయి ఉత్తమ సేవా పురస్కార అవార్డుతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌పీఎస్‌సీ సభ్యురాలు సుమిత్ర ఆనంద్, భిక్కనూరు జెడ్పీటీసీ పద్మనాగభూషణంగౌడ్, ఎంపీడీవో అనంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కళాశాల పనులు వేగవంతం

- రూ.40 కోట్లు మంజూరు
- రెండు నెలల్లో అందుబాటులోకి రానున్న భవనం
- స్పీకర్ పోచారం నిత్యం పర్యవేక్షణ



బాన్సువాడలో నిర్మిస్తున్న నర్సింగ్ కళాశాల భవనం

బాన్సువాడ: బాన్సువాడలో నర్సింగ్ కళాశాల భవన నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. నర్సింగ్ కళాశాల కోసం స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి రూ.40 కోట్లు మంజూరు చేయించారు. ఆగస్టులోగా కళాశాల భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలని స్పీకర్ అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగానే ఆయన బాన్సువాడ వచ్చిన ప్రతిసారి పనులను పరిశీలించి మరింత వేగం పెంచాలని కాంట్రాక్టర్‌కు సూచనలు, సలహాలు ఇస్తుండటంతో పనులు సకాలంలో పూర్తయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఎస్ఆర్ఎన్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాల పక్కన ఉన్న స్థలంలో నర్సింగ్ కళాశాల భవనాన్ని నిర్మిస్తున్నారు. గత ఏడాది నర్సింగ్ కళాశాల తరగతులను ప్రారంభించిన ఏడాదిలోనే సొంత భవన నిర్మాణ పనులు చేపట్టారు. త్వరలోనే సొంత భవనం అందుబాటులోకి రానుంది. ప్రస్తుతం నర్సింగ్ కళాశాలను ఎస్ఆర్ఎన్‌కే డిగ్రీ కళాశాలలోనే నిర్వహిస్తున్నారు. కొత్త భవనంలో తరగతి గదులు, అధ్యాపకులకు ప్రత్యేక గదులు, లైబ్రరీ, ల్యాబ్‌లు నిర్మిస్తున్నారు. జిల్లాలో మొదటి నర్సింగ్ కళాశాల బాన్సువాడలో ఏర్పాటు కానుంది.

అందుబాటులోకి సౌకర్యాలు



నర్సింగ్ కళాశాల భవన నిర్మాణ పనులు పూర్తయితే మరిన్ని సౌకర్యాలు అందు బాటులోకి వస్తాయి. పనులు ప్రారంభించిన ఏడాదిలోపే భవనం అందుబాటులోకి రావడం సంతోషం. ఈ ఏడాది అగస్టులోనే సొంత భవనంలోకి వెళ్లే అవ కాశం ఉంది.

– మౌనిక, ప్రథమ సంవత్సరం

సీటు రావడం అదృష్టం



బాన్సువాడ నర్సింగ్ కళాశా లో సీటు రావడం అదృష్టంగా భావిస్తున్నా. స్పీకర్ పో చారం నిత్యం ప్రిన్సిపాల్‌కు ఫోన్ చేసి విద్యార్థుల వసతులపై ఆరా తీస్తుండటం సంతోషకరం. సొంత భవనంలో క్లాసులు నిర్వ హిస్తే మరింత సౌకర్యవంతంగా ఉంటుంది.

– శైలజ, ద్వితీయ సంవత్సరం

రాష్ట్ర పథకాలు దేశానికి దిశానిర్దేశం

- ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యే హన్మంత్ సింధే



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

నిజాంసాగర్ (జుక్కల్): సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి రోల్ మోడల్‌గా నిలుస్తున్నాయని జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌సింధే అన్నారు. బుధవారం జుక్కల్‌లో వైద్య ఆరోగ్య దినోత్సవ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పథకాలు దేశానికి దిశానిర్దేశంగా ఉన్నాయన్నారు. తల్లితో పాటు కడుపులో ఉన్న బిడ్డ ఆరోగ్యం కోసం పథకాలు అందిస్తున్న ఘనత తెలంగాణ రాష్ట్రానికి దక్కుతుందని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో సాయాగౌడ్, జుక్కల్, బిచ్కుంద మండలాల ఎంపీపీలు యశోదనీలుపటేల్, అశోక్‌పటేల్, నాయకులు సాయా గౌడ్, గంగాధర్, నాల్చార్‌రాజు, రాములుసేట్, బానుగౌడ్, డాక్టర్లు శివకుమార్, రోహిత్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆశా వర్కర్‌కు సన్మానం..

వైద్య ఆరోగ్య దినోత్సవ వేడుకల సందర్భంగా అచ్చంపేట ఆశావర్కర్ నాగమణిని ఎంపీ బీబీ పాటిల్ ఘనంగా సన్మానించారు. తన ప్రాణాలను ఫణంగా పెట్టి కరోనా సమయంలో రోగులకు వైద్య సేవలు అందించామని ఈ సందర్భంగా నాగమణి వెల్లడించారు.

వైద్య సిబ్బంది సేవలు మరువలేనివి

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జాజాల సురేందర్

నాగిరెడ్డిపేట: ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలు మరువలేనివని, కరోనా సమయంలో వారు అందించిన సేవలకు రుణం తీర్చుకోలేమని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నాగిరెడ్డిపేటలో బుధవారం నిర్వహించిన వైద్య ఆరోగ్య దినోత్సవ కార్యక్రమం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. సీఎం కేసీఆర్ డాక్టర్ మాదిరి ఆలోచన చేసి ప్రజల ఆరోగ్యం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం ఆశ వర్కర్లతో కలిసి ఆయన సహపంక్తి భోజనం చేశారు. ఎంపీపీ రాజ్‌దాస్, ఎల్లారెడ్డి ఏఎంసీ చైర్మన్ కాశీ నారాయణ, డిప్యూటీ డీఎంహెచ్‌వో శోభారాణి, తహసీల్దార్ సయీద్ అహ్మద్ మస్రూర్, బీఆర్ఎస్ అధ్యక్షుడు సిద్ధయ్య పాల్గొన్నారు.

భూసార పరీక్షలు చేయించుకోవాలి



మాట్లాడుతున్న శాస్త్రవేత్త భజేంద్ర

సదాశివనగర్: రైతులు భూసార పరీక్షలు తప్పనిసరి చేయించుకోవాలని రాజేంద్రనగర్ వరి పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త భజేంద్ర సూచించారు. బుధవారం మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డిలో భూసార పరీక్షల ఆవశ్యకతపై రైతులకు అవగాహన కల్పించారు. నేలలో ఉండాల్సిన పోషకాలు సమపాళ్లలో ఉన్నప్పుడే పెట్టుబడులు తగ్గి అధిక దిగుబడులు పొందే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్, రుద్రూర్ వరి పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త నవీన్‌కుమార్, విండో చైర్మన్ సదాశివరెడ్డి, రైతుబంధు అధ్యక్షుడు బాల్‌రాజు, విండో సీఈవో భైరయ్య, డైరెక్టర్‌లు బత్తుల రాములు, భాస్కర్, రాజేందర్ రెడ్డి, సిబ్బంది లింగమూర్తి, భైరేశ్, గంగరాజు, నవీన్, రాజు, చందు, ప్రశాంత్, వీడీసీ చైర్మన్ ఎడ్ల నర్సింలు పాల్గొన్నారు.

కార్యదర్శి, సర్పంచ్‌కు మెమో జారీ

సాక్షి ఎఫెక్ట్..

పెద్దకొడప్‌గల్: మండలంలోని కాస్లాబాద్ గ్రామ పంచాయతీకి చెందిన ట్రాక్టర్‌ను ఓ కాంట్రాక్టర్ సొంత అవసరాలకు వినియోగిస్తూ అందులో సిమెంట్ బస్తాలు తరలించినందుకుగాను కార్యదర్శి, సర్పంచ్‌కు మెమో జారీ చేసినట్లు ఎంపీడీవో రాణి తెలిపారు. 'సొంత అవసరాలకు పంచాయతీ ట్రాక్టర్ వినియోగం' అనే శీర్షిక సోమవారం సాక్షి దినపత్రికలో వచ్చిన కథనానికి ఎంపీడీవో స్పందించారు. పంచాయతీ ట్రాక్టర్లను సొంత పనులకు వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో హెచ్చరించారు.

కురుమ సంఘ భవన నిర్మాణ పనులు ప్రారంభం



కురుమ సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న వైస్ ఎంపీపీ నరేష్

కామారెడ్డి రూరల్: మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి గ్రామ కురుమ సంఘం భవన నిర్మాణానికి బుధవారం వైస్ ఎంపీపీ ఉరుదుండ నరేష్ భూమి పూజ చేశారు. ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్ రూ.5 లక్షలు మంజూరు చేశారని తెలిపారు. కార్యక్రమంలో కుర్మ సంఘం ప్రతినిధులు దొడ్లే మల్లయ్య, గండాల రవి, మినాయి రాజయ్య, దొడ్లె మల్లేష్, దర్శపు శివరాజు, దొడ్లె రమేష్ , బండారి రవి, దొడ్లె సంజీవ్ కుమార్, నాగల భూమయ్య , చెట్కూరి ప్రవీణ్, నాగళ్ళ బీరయ్య, దాకోల్ల మహిపాల్ చిందం మల్లేష్, బండారి మహేష్, నాగల్ల స్వామి, మొగుళ్ల సురేందర్ నాగల్ల రాజయ్య, లద్దూరి లక్ష్మీపతి యాదవ్, మాజీ ఉప సర్పంచ్ నాగల్ల రాజేందర్ పాల్గొన్నారు.

అనుమతుల్లేని పాఠశాలలను మూసేయాలి



కామారెడ్డి టౌన్: జిల్లా కేంద్రంలో అనుమతి లేకుండా కొనసాగుతున్న శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలని భారతీయ విద్యార్థి మోర్చా ఆధ్వర్యంలో బుధవారం ఆర్డీవో శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ అనుమతి లేకుండా సీబీఎస్ఈ, టెక్నో, నీట్‌ల పేరిట అధికంగా ఫీజులను వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీవీఎం రాష్ట్ర కార్యదర్శి విఠల్, జిల్లా అధ్యక్షుడు బుల్లెట్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



వెంకటరమణారెడ్డికి మేకను బహూకరిస్తున్న కురుమ సంఘం నాయికులు

భిక్కనూరు: మండలంలోని జంగంపల్లిలో పద్మశాలి సంఘ భవనం, పెద్దమల్లారెడ్డిలో బీరప్ప ఆలయం ప్రాంగణంలో కల్యాణ మండపం, మున్నూరుకాపు సంఘ భవనం పరిసరాల్లో సిమెంట్ రోడ్డు పనులకు బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్‌చార్జి వెంకటరమణారెడ్డి బుధవారం భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెద్దమల్లారెడ్డి కురుమ సంఘం నాయకులు ఆయనకు మేకను బహుకరించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి, నాయకులు నరేందర్‌రెడ్డి, సిద్ధు, రమేశ్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం



లింగంపేట: మండలంలోని శెట్పల్లిసంగారెడ్డి ప్రాథమిక పాఠశాలలో బుధవారం కొత్తగా చేరిన చిన్నారులకు సర్పంచ్ అనిల్‌రెడ్డి సామూహిక అక్షరాభ్యాసం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలోని సరస్వతి విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. విద్యార్థులకు ప్రాథమిక దశ పునాదిలాంటిదని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం బాల్‌రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ కిషన్, ఉప సర్పంచ్ సాయిలు, ప్రసాద్, కిషోర్‌రెడ్డి, ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, సుమలత, అంగన్‌వాడి టీచర్ సావిత్రి పాల్గొన్నారు.

రక్తదాతలకు సన్మానం




రక్తదాతలను సన్మానిస్తున్న ఆర్కే కళాశాల సిబ్బంది

కామారెడ్డి టౌన్: ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా కామారెడ్డి రోటరీ క్లబ్, ఆర్కే డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో అత్యధికంగా రక్తదానం చేసిన వారిని బుధవారం సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో ఆర్కే సంస్థల సీఈవో జూపాల్‌రెడ్డి, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు డాక్టర్. వేదప్రకాష్, ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు, రెడ్‌క్రాస్ డివిజన్ సెక్రెటరీ జమీల్, రోటరీ క్లబ్ సెక్రటరీ సత్యం, వేణు, కిరణ్, నవీన్, శ్రీకాంత్ రెడ్డి, రమణ, సంతోష్, సూర్య మోహన్, రవి, నిశాంత్ రెడ్డి, రాజు పాల్గొన్నారు.

లింగంపేట: మండలంలోని భవానిపేట గ్రామంలో పలువురు యువకులు మండల రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షుడు బొల్లు శ్రీకాంత్ ఆధ్వర్యంలో 31 యూనిట్లు రక్తదానం చేశారు. వారిని రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సురెందర్, కార్యదర్శి అశోక్, వీఆర్ఏ కాశీరాం, సంజీవులు, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డి మండలానికి చెందిన రక్తదాతలకు కామారెడ్డి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదానం చేసిన వెంకటరమణ, జమీల్ అహ్మద్‌లకు రోటరీ క్లబ్ సభ్యులు వేద ప్రకాష్, బాలు తదితరులు సన్మానించారు.

లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



బాన్సువాడ రూరల్: పేదింటి ఆడబిడ్డల పెళ్లికి కల్యాణలక్ష్మి పథకం వరం లాంటిందని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మాలెపు నారాయణరెడ్డి అన్నారు. బుధవారం ఆయన తహసీల్దార్ గంగాధర్‌తో కలిసి ఇబ్రాహింపేట్‌లో పలువురి లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో స్థానికులు బాలాగౌడ్, శశికళ తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ సిబ్బందికి సేవా అవార్డు

భిక్కనూరు: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా భిక్కనూరు పీహెచ్‌సీ సిబ్బంది ఉత్తమ సేవా అవార్డును అందుకున్నారు. ఈకార్యక్రమంలో ఆస్పత్రికి డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



అవార్డు అందుకుంటున్న పీహెచ్‌సీ సిబ్బంది

రోగులకు పండ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

ఎల్లారెడ్డి: తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా వైద్య ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులకు ఎమ్మెల్యే జాజాల సురేందర్ బుధవారం పండ్లను పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత వైద్య ఆరోగ్యంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవీంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

దోమకొండ ప్రభుత్వ ఆస్పత్రిలో..

దోమకొండ: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జెడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, ఎంపీపీ కానుగంట శారద ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నల్లపు అంజలి, ఎంపీటీసీ సభ్యులు నిమ్మ శంకర్, షమ్మీ, ఆస్పత్రి సూపరింటెండెంట్ సంగీత్‌కుమార్, వైద్యులు పద్మావతి, శ్రీవాణి, దివ్య, నిఖిల్, దీక్షిత్, హైందవి, నర్సులు విమల, సుమతి, కేరోలిన్ పాల్గొన్నారు.

బిచ్కుంద: ఆరోగ్య దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో ఎంపీపీ అశోక్ రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ పేదల కోసం ప్రభుత్వం పల్లె దవాఖానాలను ప్రారంభించి వైద్యం అందిస్తోందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నాగ్‌నాథ్ పటేల్, నాయకులు రాజు, వెంకట్‌రావు, వైద్య సిబ్బంది లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

పెద్దమ్మ ఆలయానికి భూమి పూజ



మాచారెడ్డి: పాల్వంచ మండలం మంతన్ దేవునిపల్లి, ఇసాయిపేట గ్రామాల్లో ఆలయాలు, కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి బుధవారం బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ ఇంచార్జి కాటిపల్లి వెంకట రమణారెడ్డి భూమి పూజ చేశారు. ఇసాయిపేటలో కాశీ కామాత ఆలయానికి, దేవునిపల్లిలో పెద్దమ్మ ఆలయానికి, ముదిరాజ్ కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు.

ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి..



సదాశివనగర్: మండలంలోని మర్కల్ గ్రామంలో రేణుకా ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి బుధవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. జిల్లా జై గౌడ సంఘం అధ్యక్షుడు లింగాగౌడ్ మాట్లాడుతూ స్థానికుల సహకారంతో ఆలయాన్ని త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జూకంటి సంగారెడ్డి, ఉప సర్పంచ్ రాజిరెడ్డి, గౌడ సంఘం మండల అధ్యక్షుడు చంద్రాగౌడ్, ప్రతినిధులు మాజీ సర్పంచ్ యాదాగౌడ్, రాజాగౌడ్, స్వామిగౌడ్, సంపత్‌గౌడ్, ప్రశాంత్ గౌడ్, నర్సాగౌడ్, బాలార్జున్ గౌడ్, మురళి గౌడ్, నాగాగౌడ్, సాయాగౌడ్, స్వామిగౌడ్, రామాగౌడ్, ముత్తాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పురాతన ఆలయాల పునరుద్ధరణ పనులు ప్రారంభం



భిక్కనూరు: నూతన ఆలయాలను నిర్మించే బదులు పురాతన ఆలయాల పునరుద్ధరణ వల్ల ఎంతో మేలు కలుగుతుందని భిక్కనూరు సర్పంచ్ తున్కి వేణు అన్నారు. బుధవారం ఆయన భిక్కనూరులో అతి పురాతనమైన వీరభద్రాలయంలో పునరుద్ధరణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరభద్రాలయం పునరుద్ధరణకు దాతలు ముందుకు రావడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పద్మ నాగభూషణంగౌడ్, ఉప సర్పంచ్ బోడ నరేశ్, నాయకులు బల్యాల సుదర్శన్, కల్లూరి సిద్ధరాములు, అంబల్ల మల్లేశం, బద్రి, బాస్కర్ పాల్గొన్నారు.

నేటి నుంచి దర్గా ఉర్సు

భిక్కనూరు: మండల కేంద్రంలోని సయ్యద్ అబ్దుల్ నబీషా ఖాద్రీ దర్గా ఉత్సవాలు గురు, శుక్రవారం నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు.

సంక్షిప్తం

నేటితో ఇంటర్ అడ్మిషన్ల గడువు పూర్తి

నస్రుల్లాబాద్: నస్రుల్లాబాద్ గిరిజన బాలుర కళాశాలలో అడ్మిషన్లు పొందేందుకు గురువారంతో గడువు ముగియనున్నట్లు ప్రిన్సిపాల్ వెంకటనారాయణ తెలిపారు.

19లోగా అడ్మిషన్ తీసుకోవాలి

బాన్సువాడ రూరల్: మండలంలోని కొత్తాబాది మోడల్ స్కూల్‌లో 6వ తరగతిలో ప్రవేశం కోసం 19 లోగా అడ్మిషన్ తీసుకోవాలని ప్రిన్సిపాల్ ఫకీరయ్య తెలిపారు.

ఉత్తమ ల్యాబ్ టెక్నీషియన్ అవార్డు

రాజంపేట: మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్న తిప్పకాయల సంతోష్ కుమార్‌కు దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అవార్డును అందజేశారు.

డీసీసీబీ డైరెక్టర్‌కు మాతృవియోగం

పిట్లం: మండలంలోని తిమ్మనగర్‌కు చెందిన డీసీసీబీ డైరెక్టర్, సహకార సంఘం చైర్మన్ సాయిరెడ్డి మాతృమూర్తి సత్యవ్వ (85) బుధవారం మృతి చెందారు. సాయిరెడ్డి కుటుంబ సభ్యులను డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి పరామర్శించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధి కమిటీ కార్యవర్గం ఎన్నిక

కామారెడ్డి రూరల్: పాతరాజంపేట గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షునిగా గోవూరి నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులుగా లక్కాకుల అశోక్, ఘనపురం లింగం, ప్రధాన కార్యదర్శిగా బత్తుల రవి, కోశాధికారిగా సయ్యద్ యూసుఫ్, సలహాదారులుగా బాలయ్య, చంద్రం, సభ్యులుగా కొండల్ రెడ్డి, బాలయ్య, షేక్ గౌస్, రాజేశ్వర్ రెడ్డి, నవీన్ ఎన్నికయ్యారు.

కమ్యూనిటీ భవన నిర్మాణానికి ఆర్థికసాయం

దోమకొండ: దోమకొండలో పద్మశాలి కమ్యూనిటీ భవన నిర్మాణానికి ఆర్థిక సహాయం అందిస్తానని బీజేపీ అసెంబ్లీ ఇంచార్జి వెంకటరమణారెడ్డి వెల్లడించారు. భవన నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. పద్మశాలి సంఘం అధ్యక్షుడు మ్యాక నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొమ్మెర గంగాధర్, కోశాధికారి గణేష్, బీజేపీ మండల అధ్యక్షుడు చింతల రాజేష్, ప్రధాన కార్యదర్శి భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శ్రీకారం

కామారెడ్డి రూరల్: చిన్నమల్లారెడ్డి మార్కండేయ ఆలయ ప్రాంగణంలో సిమెంట్ రోడ్డు పనులను బీజేపీ అసెంబ్లీ ఇన్‌చార్జి వెంకట రమణారెడ్డి ప్రారంభించారు. 2వ వార్డులో సేవాలాల్ ఆలయానికి, దేవునిపల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో షెడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు.

విగ్రహ ప్రతిష్ఠాపనకు హాజరైన మాజీ మంత్రి

మున్సిపల్ పరిధిలోని సరంపల్లిలో మొండి మైసమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో మాజీ మంత్రి షబ్బీర్‌అలీ హాజరై అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు.

ఆగ్రో రైతు సేవలను వినియోగించుకోవాలి

కామారెడ్డి రూరల్ : రాష్ట్ర వ్యవసాయ పరిశ్రమల అభివృద్ధి సంస్థ ద్వారా సరఫరా చేసే ఎరువులు, విత్తనాలు, టార్పాలిన్లు, తెలంగాణ సరి అందుబాటులో ఉంచాలని ఆగ్రో రైతు సేవ కేంద్రాల డీలర్లకు డీఏవో వీరస్వామి సూచించారు. క్యాసంపల్లిలో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ జిల్లాలో 18 ఆగ్రో రైతు సేవా కేంద్రాలు ఉన్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఆగ్రోస్ కామారెడ్డి జిల్లా మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ మహమ్మద్ సల్మాన్, సూపర్ వైజర్ జగ్గారావు, కార్యనిర్వహణ అధికారి రాజు, ఏవో శ్రీనివాస్ రావు, ఏఈఓలు అశోక్‌రెడ్డి, అఖిల, డీలర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.